# రంగారెడ్డి జిల్లా రాజపత్రము

# RANGA REDDY DISTRICT GAZETTE

## విశేష పత్రము

## EXTRAODRINARY

## అధికారిక ప్రకటన

## PUBLISHED BY AUTHORITY

R.R. No. 29 | HYDERABAD | Sunday, 3rd July, 2016


## *NOTIFICATION BY DISTRICT COLLECTOR & LOCAL AUTHORITIES*

### బడంగ్ పేట్ నగర పంచాయతి : : రంగా రెడ్డి జిల్లా

తేది : 10-06-2016

నెం. ఎ/2070/2014

### ఆస్తి పన్ను సవరణ నోటిఫికేషన్

ఇందు మూలముగా ప్రజలకు తెలియ జేయునది ఏమనగా ఆంధ్ర ప్రదేశ్ పురపాలక సంఘాల చట్టము 1965 లోని 83 విభాగము ప్రకారము బడంగ్ పేట్ నగర పంచాయతి నందలి భవనములకు, ఖాళీ స్థలములకు 81 మరియు 85 వ విభాగముల ప్రకారము ఆస్తిపన్ను విధించుటకు కౌన్సిల్ తమ యొక్క తీర్మానము నెం. 183/2014-15 తేది. 08-12-2014 ద్వారా షెడ్యూల్ లో తెలిపిన రేట్లతో ఆస్తిపన్ను తేది. 01-04-2015 నుండి వసూలు చేయుటకు గాను ఆమోదించడం జరిగినది. కాని ఇట్టి రేట్ల ప్రకారం ఆస్తి పన్ను విధించటం వలన సమీపంలో గల GHMC మరియు ఇతర పురపాలక /నగర పంచాయతి లలో ఆస్తి పన్ను కంటే రెండు నుండి మూడు రేట్లు అధికముగా ఉన్నందున ప్రజల నుండి ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన తీవ్ర వ్యతిరేకతను దృష్టి యందు ఉంచుకొని ఆంధ్ర ప్రదేశ్ పురపాలక సంఘాల చట్టము 1965 సెక్షన్ 81(2) ప్రకారం ఈ దిగువ తెలిపిన ప్రకారము ప్రస్తుత రేట్లను సవరించి వాటికి ఎదురుగా తెలిపిన రేట్ల ప్రకారం తేది. 01-04-2016 నుండి వసూలు చేయుటకు కౌన్సిల్ తీర్మానము నెం. 217/2016-17, తేది 09-06-2016 ద్వారా ఆమోదించనైనది.

| ఆస్తి పన్ను స్వభావము | సంవత్సరపు అద్దె విలువలో ఆస్తి పన్ను విధించు శాతం | | | |
|---|---|---|---|---|
| | నివాస భవనములు | | నివాసేతర భవనములు | |
| | ప్రస్తుత రేటు | విధించ బోవు రేటు | ప్రస్తుత రేటు | విధించ బోవు రేటు |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 7% | 6% | 9% | 7% |
| నీటి పన్ను | 2% | 1% | 2% | 2% |
| డ్రైనేజి పన్ను | 2% | 1% | 2% | 2% |
| స్కావేంజింగ్ పన్ను | 1% | 1% | 2% | 1% |
| లైటింగ్ పన్ను | 1% | 1% | 2% | 1% |
| మొత్తం | 13% | 10% | 17% | 13% |

**ఖాళీ స్థలముల పన్ను :- వ్యవసాయపనులకు ఉపయోగించని ఖాళీ భూములు, స్థలాలు వాటి మూల ధనములో ఆస్తి పన్ను రేటు**

| పన్ను స్వభావము | మూలధనము విలువలో విధించబడు ఆస్తి పన్ను శాతము |
|---|---|
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.10% |
| నీటి పన్ను | 0.04% |
| డ్రైనేజి పన్ను | 0.02% |
| స్కావేంజింగ్ పన్ను | 0.02% |
| లైటింగ్ పన్ను | 0.02% |
| మొత్తం | 0.20% |

**సం/-**

**కలెక్టర్**

**రంగా రెడ్డి జిల్లా**

**//Attested//**